గోవర్ధనగిరిలో బీఆర్ఎస్‌లో చేరిన వారిని గులాబీ కండువాలతో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

బీఆర్ఎస్‌లోకి జోరుగా వలసలు

వీపనగండ్ల, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.. మండంలోని గోవర్ధనగిరి ఉప సర్పంచ్ చంద్రకళ తోపాటు 70మంది యువతి యువకులు, నాయకులు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరడంతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గామంలో శివాలయ నిర్మాణానికి సొంతంగా తమ వంతు సహాయ సహకారం అందజేయడంతో పా టు సీఎం కేసీఆర్ సాయంతో రూ.50లక్షల నిధుల మంజూరుకు కృషి చేసి నట్లు తెలిపారు. అంతకుముందు గ్రామంలో పర్యటించి హైమాస్ట్ లైట్ల ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ కుమార్, బీర్ఎస్ నాయకులు అభిలాష్‌రావు, గాలియాదవ్, సురేశ్‌రెడ్డి, కురుమయ్య, సురేందర్‌రెడ్డి, కురుమయ్య, శేఖర్ పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా బండారి శ్రీలత

వనపర్తి టౌన్, అక్టోబర్ 4 : వనపర్తి కోర్టులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బండారి శ్రీలత బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కొంతకాలంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పోస్టు ఖా ళీగా ఉండడంతో ఆ పోస్టుకు ఇక్కడే పనిచేస్తున్న మొదటి అదనపు జూ నియర్ సివిల్ జడ్జ్ రవికుమార్ ను బదిలీచేయగా ఖాళీ అయిన మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పోస్టుకు ఇటీవల హైకోర్టు బండారు శ్రీలతకు పోస్టింగ్ ఇచ్చింది. దీంతో ఆమె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యత లు చేపట్టిన శ్రీలతను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య ఆధ్వర్యంలో న్యాయవా దులు బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు, అలాగే కోర్టు సిబ్బంది కోటేశ్వర్‌రెడ్డి, విజయబాబు జడ్జికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

అనాథాశ్రమాన్ని సందర్శించిన జిల్లా జడ్జి

వనపర్తి టౌన్, అక్టోబర్ 4 : జిల్లాకేంద్రంలో ఉన్న వృద్ధాశ్రమాన్ని జిల్లా జడ్జి సునీత బుధవారం సందర్శించారు. వృద్ధులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరామర్శించారు. హర్యానా రా ష్ట్రానికి చెందిన సిమారాణి అను వృద్ధురాలు మతిస్థిమితం కోల్పోయి వనపర్తి ఆశ్రమంలో ఉం డడంతో వారి కుటుంబ సభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడించి ఆమెకు మనోధైర్యాన్ని కల్గించారు. త్వరగా కు టుంబ సభ్యుల వద్దకు పంపిస్తామని ఆమె చెప్పారు కార్యక్రమంలో జడ్జి రజిని, లోక్‌అదాలత్ సిబ్బంది, కోర్టు సిబ్బంది వృద్ధులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్

విజేతలకు బహుమతి అందజేస్తున్న అధికారులు

వనపర్తి రూరల్, అక్టోబర్ 4 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ అన్నారు. అండర్-14,19 ఉమ్మడి జిల్లా స్థాయిక్రీడాపోటీల ముగింపు కార్యక్ర మంలో బుధవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకా శాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలన్నా రు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్ర మంలో గురుకులాల జిల్లా కన్వీనర్ మదనాచారి, అన్ని బీసీ గురుకుల పాఠశాలల పీఈటీలు, పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

విజేతలు వీరే..

అండర్-19 కబడ్డీలో ప్రథమ విజేతగా వనపర్తి జిల్లా జట్టు, ఖోఖోలో గద్వాల జట్టు, టెన్నీకాయిట్‌లో గద్వాల, చెస్‌లో గద్వాల, క్యారమ్‌లో గద్వాల, 100 మీటర్ల పరుగుపందెంలో వనపర్తి, 200మీటర్లలో గద్వాల, 800మీటర్లలో వనపర్తి, 1500 మీటర్లలో నాగరుకర్నూల్, 3కే రన్‌ల్లో నాగర్‌కర్నూల్, లాంగ్‌జంప్‌లో వనపర్తి, త్రోస్‌లో వనపర్తి జిల్లా జట్టు ప్రథమ బహుమతులు గెలుచుకున్నాయి. అండర్-14 కబడ్డీలో అంబటిపల్లి, ఖోఖోలో అంబటిపల్లి, వాలీబాల్‌లో నవాబ్‌పేట్, చెస్‌లో అంబలిపల్లి జట్లు విజేతలుగా నిలిచాయి.

తెలంగాణలో బతుకు దెరువుకు కొదవలేదు

- సాగు నీటి రాకతో పెరిగిన సేద్యం
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఏదుల గ్రామస్తుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ సర్కార్ వచ్చాక సాగునీటి రాకతో తెలంగా ణలోని ప్రజలకు బతుకు దెరువుకు కొదవ లేదని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. నియోజక వర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదుల మండల కేంద్రంలో బుధవారం ఆయన తాసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసంద ర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గ్రామస్తుల సమావేశంలో మాట్లాడుతూ తెచ్చుకున్న తెలంగాణలో మెట్టు, మెట్టు ఎదుగుతున్నా మని, సాగు నీటిని తెచ్చుకోవడంతో తెలం గాణలో సేద్యం పెరిగిందన్నారు. పనులు చేసుకునేందుకు కూలీలు దొరకక ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వలసలు వస్తున్నా రన్నారు. ఇక్కడ పని చేసుకునే వారికి చేతి నిండా పని దొరుకుతుంద న్నారు. విపక్షాల అబద్ధాలు నమ్మవద్దని, విపక్షాలు అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇస్తున్నారని, తల్లికి బువ్వ పెట్టనోడు..పినతల్లి బంగారు చే యిస్తా అన్నట్లు విపక్షాల వ్యవహారం ఉందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో కూడా పింఛన్ రూ.వేయ్యికి మించి లేదు.. తెలం గాణలో రూ. 2016 ఇస్తున్నామన్నారు. ఒక నాడు ఎడ్ల బండ్లు వెళ్లలేని పరిస్థితి నుంచి వి శాలమైన రహదారులు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించుకున్నామన్నారు. నీళ్లు, కరెంటు, విద్య, వైద్యం, ఉపాధి విషయాల్లో ఎలాంటి లోటు లేకుండా చేసుకున్నామన్నారు. దేశం లోనే ఇతర రాష్ట్రాల కన్నా ఆయా రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. తొ మ్మిదిన్నరేళ్లలో తెలంగాణను ప్రణాళికాబ ద్ధంగా నిర్మించుకుంటున్నామన్నారు. అంత కు ముందు ఆయన పాలమూరు- రంగా రెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా రూ. 30.87కోట్లతో నిర్మించతలపెట్టిన ఏదుల వీరాంజనేయ రిజర్వాయర్ రోడ్ల పునర్ని ర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మం త్రి నిరంజన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఏ దుల గ్రామస్తులు ఏదుల రిజర్వాయర్ డిజైన్‌తో చేయించిన 64కేజీల కేక్‌ను మం త్రి కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు అడ్డాకుల సంధ్య, బంకల సేనాపతి, జెడ్పీ టీసీ మంద భార్గవి, బోర్ల భీమయ్య, సింగి ల్ విండో అధ్యక్షుడు రఘు, నూతన ఏదుల తాసీల్దార్ రామకృష్ణ, గోపాల్‌పేట తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో హుస్సేనప్ప ఇరిగే షన్ అధికారులు డీఈ సత్యనారాయణగౌ డ్, విజయలక్ష్మి, సర్పంచ్ వీరపాగ నాగమ ణి ఎంపీటీసీ నరేందర్, సుల్తాన్ మాజీ ఎం పీపీ జానకిరాంరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివా స్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కోదండం నాయకులు దొడ్ల రాములు, సురేందర్‌రెడ్డి, కోటీశ్వర్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

పాటను ఆవిష్కరించిన మంత్రి

వనపర్తి,అక్టోబర్ 4 : మంత్రి జన్మది నాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ కార్యకర్త ఎల్‌రెడ్డి రూపొందించిన జన్మదిన ప్రత్యేక గీతాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి క్యాంప్ కార్యా లయంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో ప్రతిష్టాత్మకమైన చింతల హనుమా న్, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం చేయూత అనాథాశ్ర మంలో చిన్నారులకు తన జన్మదినాన్ని పుర స్కరించుకొని ప్రత్యేక వంటకాలను ఏ ర్పా టు చేయించారు. కార్యక్రమంలో నాయ కులు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

పెద్దమందడి, అక్టోబర్ 4 : వ్యవసాయ శాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి 65వ జన్మదిన వేడుకలను మండలంలోని వీరాయిపల్లి గ్రామంలో రైతు బంధు సమితి మండల అధ్య క్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిం చారు. గ్రామంలోని బస్టాండ్ వద్ద గ్రామస్తులు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్ర మంలో సర్పంచ్ భాగ్యమ్మ, నాయకులు రాజిరెడ్డి, సత్యం గౌడ్, జానకి రాములు ఉన్నారు.

పండ్లు, బ్రెడ్లు పంపిణీ

పెబ్బేరు, అక్టోబర్ 4 : మంత్రి నిరంజన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం పెబ్బేరులో బీఆర్ఎస్ నాయ కుడు రణధీర్‌రెడ్డి ప్రభుత్వ దవాఖానలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గౌస్, చారి, బబ్లూ, శ్రీను, వసంత్, నిస్సి, ఉదయ్, శాన్వాస్, జ్ఞాని, రాకేశ్, భాస్కర్, వినోద్ పాల్గొన్నారు.

వీరాయిపల్లిలో మంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న రైతులు

విద్యార్థినులకు ప్యాడ్లు పంపిణీ

వనపర్తి టౌన్, అక్టోబర్ 4 : మంత్రి నిరంజన్ రెడ్డి జన్మ దిన వేడుకలు జిల్లాకేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నాయకులు, ప్రజల మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 30మంది విద్యార్థినులకు మంత్రి సతీమణి సింగిరెడ్డి వా సంతి, నియో జకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిక్షణా తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆవుల రమేశ్, పరంజ్యోతి, మండల యువజన సంఘం అధ్యక్షుడు రాము, బీఆర్ఎస్ నాయకులు నారాయణదాస్ కిట్టు, నాగరాజు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

వనపర్తి రూరల్, అక్టోబర్ 4 : మండలంలోని పెద్ద గూడెం గ్రామంలో మంత్రి నిరంజన్‌రెడ్డి జన్మదిన సంద ర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ దవాఖానలో రోగు లకు పండ్లు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిక్షణా తరగతులు అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మణిక్యం, సర్పంచ్ కొండన్న , ము రాన్, స్వామి, అశోక్, తిరుమలయ్య, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న మంత్రి

రక్తదానం మరొకరికి ప్రాణదానం

వనపర్తిటౌన్ అక్టోబర్ 4 : రక్తదానం మరొకరికి ప్రాణ దానమవుతుందని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి , నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వ్యవసాయ శాఖ మంత్రి నిరం జన్‌రెడ్డి ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 70 మంది యువకులు, నాయకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్త దానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారందరికీ సర్టి ఫికెట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, జిల్లా రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేశ్, మాజీ కౌన్సి లర్ తిరుమల్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, మండల యువజన సంఘం అధ్యక్షుడు రాము, నాయ కులు రమేశ్, హేమంత్, నారాయణ దాస్ కిట్టు, బొడ్డుపల్లి సతీశ్‌కుమార్, పట్టణ మహిళ అధ్యక్షురాలు నాగమ్మ, మహి ళలు మంజుల, మధులత, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ సక్సెస్

- గ్రామాల నుంచి పాదయాత్రగా సభకు ..
- ఆకట్టుకున్న బైక్ ర్యాలీ

కొత్తకోట, అక్టోబర్ 4 : కొత్తకోట పట్టణంలోని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిర్వహించిన బహిరంగ సభ ఫుల్ సక్సెస్ అయింది. ఎనిమిది మండలాల నుంచి కనివినీ ఎరు గని రీతిలో పట్టణ ప్రాంగణానికి చేరుకున్నారు. బస్సులు, ట్రాక్టర్లు, ప్రైవేట్ వాహనాలు, బైక్‌ర్యాలీతోపాటు మరికొన్ని గ్రామాల నుంచి పాదయాత్రగా వచ్చారు. 6500 బైక్‌లతో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. సభా ప్రాంగణానికి పక్క నే ఉన్న పాలెం ప్రజలు బీఆర్ఎస్ నేత మోహన్‌కుమార్, రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్రగా బహిరంగ సభకు వచ్చారు. ఎమ్మెల్యేఆల పనిచేసే నాయకుడని, నియో జక వర్గం కోసం ఆహర్నిశలు కృషి ఇలాంటి ఎమ్మెల్యేలను లక్ష మెజార్టీతో గెలిపించాలని మంత్రి హరీశ్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. సభలో కళాకారులు సాయిచంద్ మృతికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రజనీసాయిచంద్, ఎర్రోళ్ల శ్రీని వాసులు, జెడ్పీవైస్ చైర్మన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ వైర్మన్ చెన్నకేశవరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వంశీ ధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్ పాల్గొన్నారు.

బైక్‌ర్యాలీతో వెళ్తున్న కానాయపల్లి నేతలు

పాదయాత్రగా వస్తున్న పాలెం గ్రామస్తులు